## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, జనవరి 21, 2026 పేజీలు: 9


# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

-మంత్రి సీతక్క

- గ్రామాలకు సేవ చేసి రాష్ట్ర జాతీయ స్థాయిలో గ్రామాలను ఎంపిక చేయాలి

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 21. (ప్రజాజ్యోతి)**

నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రతి సర్పంచ్ పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంగళవారం జిల్లా కేంద్రం లోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటివని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని తెలిపారు. త్రాగునీరు, పారిశుధ్యం,

-మిగతా 2లో..



## డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి: సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 (ప్రజా జ్యోతి)**

రాబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య (ఐపీఎస్) ఆదేశించారు.

-మిగతా 2లో..

## ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించేది సర్పంచులే

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**కామారెడ్డి టౌన్ జనవరి20 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించేది సర్పంచ్ లే అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని స్థానిక కింగ్స్ ఫంక్షన్ హాల్?లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి ప్రాణం.పార్టీ

-మిగతా 2లో..

## అయ్యవారిపల్లి సర్పంచ్ సేవలు అద్భుతం

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**భిక్కనూర్ 20 (ప్రజా జ్యోతి)**

అయ్యవారిపల్లి సర్పంచ్ సేవలు అద్భుతం అని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ జాల సత్యంను అభినందించారు. భిక్కనూర్ మండల కేంద్రంలోని అయ్యవారిపల్లి నూతన సర్పంచ్ జాలసత్యం గెలుపొందిన నూతన ఉత్తేజంతో నిస్వార్థపరుడు, ప్రజా సేవకుడు, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వాహకుడు, గ్రామస్తులందరూ బంపర్ మెజార్టీతో గెలుపొందించిన సందర్భంగా అభివృద్ధి అదృష్టంగా ప్రజలకు

-మిగతా 2లో..

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలతో నిరంతరం సమన్వయం తో పారదర్శకంగా పాలన సాగించాలని ఆమె పిలుపునిచ్చారు.గ్రామాభివృద్ధి దిశగా సమర్థవంతంగాలి సేవలందించి, జిల్లాలోని గ్రామాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గ్రామాభివృద్ధి సంబంధిత కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పరిశుభ్రత, త్రాగునీరు, పచ్చదనం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టే పనులన్నీ



నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష



మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహించిన నెలవారీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

పెండింగ్ కేసులను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేయాలని, ముఖ్యంగా పోక్సో మరియు గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ వేగంగా పూర్తి చేసి కోర్టుల్లో చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు, పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు.

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ఆన్?లైన్ మోసాలకు గురైతే 1930కు కాల్ చేయాలని లేదా ఎన్?సీఆర్?పి పోర్టల్?లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ( ఏఆరచవతీతీచరచవతీతీచవిఈ ఎఎలచవతీతీచవిఈ) సురక్షితంగా చేరుకోవడం కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, బ్లాక్ స్పాట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్?లు నిర్వహించాలని సూచించారు.

అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, డ్రగ్స్, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, పునరావృత నేరస్తులపై పీడీ యాక్ట్ ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్,



పెట్రోలింగ్ పెంచాలని, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వరెడ్డి, ఏసీపీలు రాజ వెంకట్ రెడ్డి, వై. వెంకటేశ్వర్ రావు, సీసీఆర్?బీ ఇన్స్పెక్టర్ అంజయ్య, డివిజన్ సీఐలు, ఎస్?ఐలు, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అయ్యవారిపల్లి సర్పంచ్

# సేవలు అద్భుతం

సేవ చేసేందుకు ఎన్నుకున్నందుకు తన బాధ్యతగా నూతనంగా సుమారు పదిమంది వృద్ధులకు నూతన పెన్షన్లను అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. అదేవిధంగా భిక్కనూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా నియామకం అయ్యేందుకు విశ్వాసనీయవర్గాల ద్వారా సమాచారం. కాంగ్రెస్ పార్టీ తరఫున అండదండలు ఉండడం వలన ఈయన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు విశ్వసిస్తున్నారు.

### ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించేది

# సర్పంచులే

కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ గెలుపు కార్యకర్తల కష్టార్జితమని కొనియాడారు.?ప్రభుత్వానికి, ప్రజలకు వారధి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే జోష్ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజా పాలనలో భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. అధికారమంటే పెత్తనం చెల్లించడం కాదు ప్రజలకు సేవ చేసే అవకాశం

**మంత్రి సీతక్క**

జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారమంటే పెత్తనం చెలాయించడం కాదు, ప్రజలకు సేవ చేసే అవకాశం అని ఆమె పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.?ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం పేదల దరికి సంక్షేమ ఫలాలను చేర్చడమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల్లో మహిళల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు.

**తిరుగులేని శక్తిగా కాంగ్రెస్**
**ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**

కామారెడ్డి నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ ఎదగడం ఆనందంగా ఉందన్నారు. ఇది కేవలం గెలుపు మాత్రమే కాదు, నిరంకుశ పాలనపై ప్రజలు సాధించిన విజయం అని వ్యాఖ్యానించారు.?వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు: ప్రజాస్వామ్యంలో వార్డు మెంబర్ పాత్ర అత్యంత కీలకమని, గ్రామాభివృద్ధికి మీరే పునాది అన్నారు.కామారెడ్డి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకురావడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ జిల్లాలోని ముఖ్య నాయకులు, వేలాది మంది కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ మెరుపుదాడి

### ఆరుగురు అరెస్ట్ నగదు, మొబైళ్లు స్వాధీనం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 ( ప్రజా జ్యోతి)**

నవీపేట్ పోలీస్?స్టేషన్ పరిధిలోని సిర్నాపల్లి శివారులో పేకాట స్థావరంపై సీసీఎస్ బృందం మంగళవారం సాయంత్రం మెరుపుదాడి నిర్వహించింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీసీఎస్ ఏసీపీ ఇన్చార్జ్ మస్తాన్ అలీ సూచనలతో ఈ దాడి చేపట్టారు.

ఈ దాడిలో ఇన్స్పెక్టర్ సాయినాథ్, ఎస్ఐ గోవింద్తో పాటు సిబ్బంది పాల్గొని పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.28,650 నగదు, ఆరు సెల్ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న సామగ్రిని తదుపరి చర్యల నిమిత్తం నవీపేట్ పోలీస్స్టేషన్ ఎస్హెచ్ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



## అరైవ్, ఆ లైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ నమూనాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క






**కామారెడ్డి ప్రతినిధి జనవరి 21. (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ",అరైవే ఆ లైవ్" కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క (దానసరి అనసూయ) నూతన హెల్మెట్ నమూనాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కొత్త హెల్మెట్ నమూనా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో పాటు, సౌకర్యవంతంగా, తేలికగా రూపొందించబడిందని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు హెల్మెట్?ను నిత్యం వినియోగించేలా అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే అర్రివే " ఆలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా స్పృహను పెంచుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రవాణా శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 20. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణ నడిబొడ్డున రైల్వే స్టేషన్ సమీపంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పేదల పెన్నిధి ఇందిరమ్మ అని అన్నారు.తన ప్రసంగంలో ఇందిరా గాంధీతో కామారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.కామారెడ్డి అంటేనే కాంగ్రెస్ కోట అని, ఇక్కడ ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.గరీబీ హటావో దేశ్ కో బచావో నినాదంతో ఆమె దేశంలోని నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపారనీ అన్నారు.బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ధీశాలి ఆమె అని కొనియాడారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని హామీ ఇచ్చారు.ఇంచార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సాధి కారతకు ఆద్యురాలుఇందిరా గాంధీ అని ఆడబిడ్డల ఆత్మ గౌరవం దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ మహిళల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.ఇందిరమ్మ రాజ్య స్థాపన



నేడు తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' దిశగా అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు నీడ కల్పిస్తున్నామని తెలిపారు.ధైర్యానికి మారుపేరు ఉక్కు మహిళగా ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి దిక్సూచి అని, ఆమె చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలిపారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సిద్ధాంతమే ఇందిరమ్మ మార్గం అనిదేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె త్యాగం వెలకట్టలేనిదని అన్నారు.కామారెడ్డి గడ్డపై ఇందిరమ్మ విగ్రహం సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని కోరారు.ఆనాడు ఇందిరమ్మ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకమే నేడు అనేక సంక్షేమ పథకాలకు పునాది అని గుర్తు చేశారు.ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఎవరు మాట్లాడుతూఇందిరా గాంధీ ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప శక్తి. ఆమె దూరదృష్టి వల్లే నేడు దేశం ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించింది.జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ఆమె పథకాల గుర్తులు ఉన్నాయి.ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తామని పేర్కొన్నారు

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 20**

బీబీపేట మండలంలోనీ ఇస్సానగర్ గ్రామంలో ధర్మ గారి రాజా గౌడ్ తశీడ్రి శంకర్ గౌడ్, 34 సం, నివాసం ఇస్సానగర్ గ్రామం సోమవారం తన యొక్క చేను వద్ద గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా అంబులెన్స్ లో ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయినాడు. ఇట్టి మృతుడు కొత్త ఇల్లు నిర్మాణం చేయడం వల్ల మరియు బర్ల షెడ్డు వేయడం వల్ల మరియు వాటర్ ప్లాంట్ వేయడం వల్ల అప్పులు ఎక్కువై జీవితం మీద విరక్తి చెంది గుర్తుతెలియని పురుగుల మందు తాగి చనిపోయినాడని మృతుని భార్య ధర్మ గారి శైలజ ఇచ్చిన దరఖాస్తు పై బిబిపేట పోలీస్ స్టేషన్ ఎస్సై కొండా విజయ్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాడీ నీ కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు పంపించడం జరిగింది.



## లింగంపల్లిలో ఉచిత మెడికల్ క్యాంపు



**సదాశివనగర్ జనవరి20 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో మంగళవారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందంచే లింగంపల్లి గ్రామ సర్పంచ్ టేక్రియల్ లావణ్య రమేష్ రావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా 150 మందికి పైగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. వారిలో కొంతమందికి కొన్ని కొన్ని రకాల టెస్టు, స్కానింగ్లు, ఆపరేషన్లు ఉన్నాయని తెలిపారు .వారికి రేపు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి అన్నీ ఉచితంగా చేసి పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారాం, డాక్టర్లు, నర్సింగ్, ఫార్మా సిబ్బంది, ఏఎనచవతీతీచం సంగీత, ఆశ వర్కర్ సవిత, గ్రామపంచాయతీ కార్యవర్గం సభ్యులు గంగయ్యా, నశీధకుమార్, జ్యోతి, పద్మ, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నడిపిస్తే కఠిన చర్యలు

**ఎక్సైజ్ సిఐ మధుసూదన్ రావ్**



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 20**

బీబీపేట మండలంలోనీ మందాపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు మూసివేయాలని సర్పంచ్ మరియు సెక్రెటరీ లకు వినతి పత్రం ఇచ్చిన సమాచారం మేరకు ప్రజా జ్యోతి దినపత్రికలో బెల్ట్ షాపులు తీసివేయాలి అనే శీర్షిక ఆదివారం ప్రచురితమైన కథనానికి దోమకొండ ఎక్సైజ్ సి ఐ మధుసూదన్ రావ్ స్పందించారు. సిఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో తనిఖీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ఎక్కడైనా చట్ట విరుద్ధంగా నడిపే బెల్ట్ షాపులు మా దృష్టికి తీసుకు వస్తే వెంటనే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని సీఐ మధుసూదన్ రావ్ తెలిపారు. అనంతరం బీబీపేట మండలంలోనీ వివిధ గ్రామాలలో కూడా తనిఖీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో దోమకొండ సి ఐ మధుసూదన్ రావ్, ఎస్ ఐ దీపిక, సిబ్బంది బాలరాజు మహేష్ , శ్రీనివాస్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పవర్ ఇంజనీర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి టౌన్ జనవరి 20 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టీజీ పి ఈ ఏ) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్?ను సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్ గారిచేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టీ జి పి ఈ ఏ బ్రాంచ్ సెక్రటరీ నందకుమార్ మాట్లాడుతూ,విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, అదే విధంగా సంస్థ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలోట్రెజరర్ శ్రీ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ లక్ష్మీ నరసింహ ,సాయి చందన తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 'భారీ' హెల్మెట్ తయారు

- రోడ్డు భద్రతపై పోలీసుల వినూత్న అవగాహణలు.
- 300 కిలోల ఇనుముతో తయారి- కామారెడ్డి బస్ స్టాండ్ ప్రాంతములో ఏర్పాటు.
- ఆవిష్కరించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనసూయ సీతక్క



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 20. (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదాలను ఒ మరణాలను తగ్గించాలనే సంకల్పముతో జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యములో ఈ వినూతన కార్యక్రమం. హెల్మెట్ చట్టం కాదు - ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని విధిగా ధరించండి.

జిల్లా అంతటా ఈ నెల 13 నుండి 24 వరకు ఈ 'అర్రివ్ ఆలైవ్' అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు డీజీపీ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా (అరైవ్ అలైవ్) అనే చారిత్రాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమంలో భాగంగా జనవరి 13 నుండి 24 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎంతో మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ విషాదకర మరణాలను అరికట్టాలనే దృఢ సంకల్పంతో, ప్రజల్లో చైతన్యం నింపేందుకు 300 కిలోల ఇనుముతో తయారు చేసిన ఒక భారీ హెల్మెట్?ను జిల్లా పోలీస్ శాఖ రూపొందించింది. అందరికీ స్పష్టంగా కనిపించేలా రద్దీగా ఉండే కామారెడ్డి బస్ స్టాండ్ ప్రాంతంలో దీనిని ఏర్పాటు చేశారు. కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ చౌరస్తాలో స్క్రాప్ మెటీరియల్?తో అత్యంత ఆకర్షణీయంగా రూపొందించిన భారీ హెల్మెట్ నమూనాను జిల్లా ఇంచార్జ్ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నం నిజంగా అభినందనీయం. ప్రజలు తమ అవసరాల కంటే ముందు తమ భద్రత గురించి ఆలోచించాలి. హెల్మెట్ అనేది కేవలం ఒక నిబంధన కాదు, అది మీ ప్రాణాలను కాపాడే కవచం" అని తెలిపారు. అరైవ్ అలైవ్ -- ఒక సామాజిక ఉద్యమం: అనేది కేవలం ఒక నినాదంగా మిగిలిపోకుండా, ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంచే ఒక ఉద్యమంలా సాగాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా పలువురికి హెల్మెట్లు పంపిణీ చేసి, హెల్మెట్ ప్రాముఖ్యతను ప్రజలకు స్పష్టంగా అవగాహన కలిగించే విధంగా వివరించారు

సేఫ్టీ ఫస్ట్ --- మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటి వద్ద కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. మీ ప్రాణం మీ కుటుంబానికి వెలకట్టలేనిది. కావున ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించండి అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ హెల్మెట్ ను ఏర్పాటు చేసిన కామారెడ్డి పట్టణ పోలీసులను జిల్లా ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఏఎస్పీ శ్రీ బి. చైతన్య రెడ్డి, స్థానిక పోలీస్ లు మరియు రెవెన్యూ అధికారులు, మరియు ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి.





**సదాశివనగర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలశీ ఉత్తునూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుండి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని మేనేజర్ సురేందర్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉత్తనూర్ శాఖ ఆధ్వర్యంలో జదీ=వీ సమావేశశీలో నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి బ్యాంకు మేనేజర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్యాంకు నుంచి స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు నిర్దేశించిన బ్యాంకు రుణాలను సకాలంలో టార్గెట్ పూర్తి చేయడానికి నా వంతు సహకరిస్తానని సూచించారు. ఈ సందర్భంగా ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు బ్యాంకు లోను వాయిదాలు సకాలంలో చెల్లించి ఎన్ పి ఏ తగ్గించాలని వివో ఏ లను కోరారు. గ్రామీణ బ్యాంకు పరిధిలో 16 స్వయం సహాయక సంఘాలు చీూా ఉండగా అందులో నుండి 8 సంఘాలు ఎన్ పి ఏ నుండి పూర్తిగా తగ్గించడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో సి సి భూమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళా సభ్యురాలికి లోను బీమా. 200000, ప్రమాద బీమా కింద 1000000, రూపాయలు సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా సౌకర్యం ప్రతి సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు బాలంబాయ్, లావణ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, సీసీలు భూమయ్య, నరేందర్ రెడ్డి, వివోఏలు పాల్గొన్నారు.

## ముగిసిన పొంగల్ క్రికెట్ టోర్నమెంట్

### విజేతగా నిలిచిన బీబీపేట జట్టు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 20**

బీబీపేట మండల కేంద్రంలో గత వారం రోజులు గా జరుగుతున్న పొంగల్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా బీబీపేట జట్టు నిలిచారు. ద్వితీయ స్థానంలో గోసాన్ పల్లి జట్టు నిలిచారు. ఇట్టి జట్లకు కప్ మరియు పథకాలను బీబీపేట ఎస్ ఐ కొండా విజయ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ కొండా విజయ్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి చూపిస్తే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు శారీరకంగా మానసికంగా బలపడతారని తెలిపారు. ఇలాంటి పోటీలు గ్రామీణ యువతలో ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఎస్సై కొండా విజయ్, మరియు పొంగల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.




## దావోస్‌లో ప్రముఖులతో గాంధారి యువకుడు







**గాంధారి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి)**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో అస్సాం ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్?మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తెలంగాణ మంత్రి శ్రీనివాస్ రెడ్డిలతో తెలంగాణ రాష్ట్ర కామారెడ్డి జిల్లా గాంధారి మండలం నేరల్ తాండకు చెందిన బస్సి గోవర్ధన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజి ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్ అన్న కుమారుడు అయిన బస్సి గోవర్ధన్, దావోస్ సమావేశాల్లో పాల్గొన్న ప్రముఖ నాయకులను పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సన్మానించరు. అంతర్జాతీయ వేదికపై రాష్ట్రాల అగ్రనేతలను కలవడం గాంధారి మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఈ భేటీతో స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అందిపుచ్చుకోవాలన్న ప్రేరణ లభించిందని పలువురు పేర్కొన్నారు.

## ఆగ్రామంలో ఒకే రోజు అన్నదమ్ములు మృతి





**ఎల్లారెడ్డి, జనవరి-20 ( ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగల్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఆవుసుల అంజయ్య, తమ్ముడు ఆవుసుల నాగభూషణం మంగళవారం ఒకే రోజున మరణించారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు పలుముకున్నాయి. ఆవుసుల అంజయ్య గత కొన్ని సంవత్సరాల నుంచి పక్షవాతంతో బాధపడుతుండేవాడని మంగళవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అన్న మరణించిన మూడు గంటల వ్యవధిలోనే తమ్ముడు నాగభూషణం మృతి చెందాడు. నాగభూషణం గత కొన్ని రోజుల నుంచి మూర్చా వ్యాధితో బాధపడుతుండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో అన్నదమ్ములిద్దరూ ఒకేరోజు మరణించడంతో ఆ గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు వేర్వేరు అంతక్రియలు నిర్వహించారు.

## నూతన పాలకులకు సన్మానం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 20**

బీబీపేట మండలంలోనీ ఇస్సానగర్ గ్రామంలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ పుట్ట మమత మల్లేశం మరియు ఉప సర్పంచ్ బాబు మరియు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పుట్ట మమత మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నీటి సమస్య, విద్యుత్ సమస్య, డ్రైనేజీ సమస్యలు లేకుండా తీరుస్తానని ఇట్టి సమస్యల పరిష్కారానికి గ్రామం లో ప్రతి ఒక్కరూ తనతో సహకరించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట మమత మల్లేశం మరియు ఉప సర్పంచ్ బాబు మరియు వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# మీ భద్రతే మా బాధ్యత -- 'అర్రైవ్ ఏలైవ్' అవగాహన కార్యక్రమం







**గాంధారి, జనవరి 20 (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం 'మీ భద్రతే మా బాధ్యత -- అర్రైవ్ ఏలైవ్' అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గాంధారి ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం మానుకోవాలని సూచించారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో సీట్?బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు. ఒక్కసారి రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించి సురక్షితంగా ప్రయాణించి గమ్యానికి చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్?చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పి.సి. ప్రభాకర్, సాయిలు మాటలు--పాటల ద్వారా ప్రజలకు చైతన్య సందేశాలు అందించారు. స్కూల్ హెచ్?ఎం శ్రీదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో పల్లె శ్రీనిధి ప్రథమ బహుమతి, స్నేహ ద్వితీయ బహుమతి సాధించగా, చిత్రలేఖన పోటీలో అనుష్క ప్రథమ బహుమతి, అమూల్య ద్వితీయ బహుమతి అందుకున్నారు. విజేతలకు ఎస్సై ఆంజనేయులు బహుమతులు అందజేశారు. చివరగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాసం పల్లి యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ శ్రీనివాస్

**కామారెడ్డి రూరల్ జనవరి 20 ప్రజా జ్యోతి :**

క్యాసం పల్లి తండా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ బుధవారం క్యాసం పల్లి యుపిఎస్ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు నరసింగరావుతో పాటు ఉపాధ్యాయుల బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై సర్పంచ్ ఆరా తీశారు. గ్రామంలో విద్యాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సర్పంచ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు పెంపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసింగరావు మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ సహకారం పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బృందం కూడా సర్పంచ్?కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**గాంధారి జనవరి 20 (ప్రజాజ్యోతి)**

ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని గాంధారి మండల కేంద్రంలో మంగళవారం ఆర్యవైశ్యులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ భవనంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు బైక్ ర్యాలీగా నారాయణగిరికి చేరుకుని, అక్కడ నిర్మాణంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాతకు విశేష పూజలు చేశారు. అమ్మవారి త్యాగం, ధర్మ పరిరక్షణ సందేశాన్ని ఈ సందర్భంగా పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో బెజగం సంతోష్, బొంపల్లి రాజులు,



తాటి మధుసూదన్, తాటి విశ్వేశ్వర్, కొక్కొండ మహేష్, పత్తి శ్రీధర్, తోట ప్రశాంత్?కుమార్, పత్తి లక్ష్మీకాంత్, తాటి దినేష్?కుమార్, సోమశేఖర్, ప్రవీణ్, నాగరాజు, బొంపెల్లి శ్రీనివాస్, కొక్కొండ భాస్కర్, గౌరిశెట్టి బాలరాజు, బెజగం భాస్కర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాసవి మాత బోధనలను ఆచరణలో పెట్టి ఐక్యతతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.



# సంజీవులుపై దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**రాజంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన భార్కం సంజీవులు (తండ్రి రామయ్య)పై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధితుడిని అంబేద్కర్ జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, జిల్లా ప్రధాన కార్యదర్శి గైని రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి 2వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో సంజీవులు స్వగృహం వద్ద నిద్రిస్తున్న సమయంలో దాడి చేసి, కులం పేరుతో దూషించి దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. ఇటువంటి అమానుష ఘటనలు సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తాయని పేర్కొన్నారు. బాధితుడిపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అంబేద్కర్ జిల్లా సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి లేగ్గేల రాజు, నియోజకవర్గ ఆర్గనైజర్ కార్యదర్శి ముద్దు నరేష్, మహేష్, లింగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక..



**ఎల్లారెడ్డి, జనవరి- 20 (ప్రజా జ్యోతి):**

ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రం లోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలు స్తున్నాయని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండోరోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దే శ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శను ఆత్మకూరు పాఠశాల విద్యార్థిని ఎంపిక

**నాగిరెడ్డిపేట్,జనవరి20(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు కు చెందిన 10వ తరగతి విద్యార్థిని సౌజన్య ఇస్రో సందర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జబీన్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని ఈ అవకాశాన్ని దక్కించుకోవడం అభినందనీయమని, ఈ నెల 29తేదీన ఇస్రో సందర్శనకు వెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ విద్యార్థిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాస్,శివప్రసాద్ పిఈటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా బాటలో పాల్గొన్న సర్పంచ్ చిందం మల్లేష్

## ప్రజా బాటలో సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

## ఇస్రోజీవాడిలో విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి

**కామారెడ్డి రూరల్ జనవరి 20 ఇస్రోజీవాడి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమం గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి గ్రామ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన ప్రజలతో కలిసి గ్రామ వీధుల గుండా పర్యటిస్తూ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మల్లీ మనవ అజిత్, సంతోష్, కొత్త బాలమణి కొప్పుల సావిత్రి నవీన్, ప్రణీత్, మోహన్ రావులతో పాటు విద్యుత్ శాఖకు చెందిన ఏఈ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ గౌడ్, లైన్మెన్ రమేష్, జూనియర్ లైన్మెన్ ప్రవీణ్, ఇతర విద్యుత్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు**

గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో పాతబడి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తక్కువ ఎత్తులో వేలాడుతున్న వైర్లు, పనిచేయని వీధి దీపాలు ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, పశువులకు విద్యుత్ ప్రమాదం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

**క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు**

ప్రజా బాట కార్యక్రమం ద్వారా సమస్యలను కార్యాలయాల్లో కాకుండా క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయడమే లక్ష్యం అని సర్పంచ్ చిందం మల్లేష్ తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్?ఫార్మర్ సమస్యలు, వైర్ల మార్పు వంటి అంశాలపై అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చారని చెప్పారు.





**గ్రామ ప్రజల ప్రశంసలు**

ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒకేసారి గ్రామంలో తిరుగుతూ సమస్యలను పరిశీలించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే గ్రామాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రజా బాట కార్యక్రమం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని గ్రామ సర్పంచ్ స్పష్టం చేశారూ ఈ కార్యక్రమంలో కొత్త రాజు బాలమల్లు కడారి మల్లేష్ చిట్కురి సాయిలు శంకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ గ్రామంలో వసంత పంచమి శోభ..





**కమ్మర్ పల్లి జనవరి 20 ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం,శుక్రవారం అమ్మవారి పల్లకీ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవత అయిన శుక్రవారం దేవిని ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగ జమున ఉపసర్పంచ్,చిలివేరి భూమేష్,కృష్ణ పంతులు,ఎన్నారై విద్యాసాగర్,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శివానంద్,ఉపాధ్యక్షుడు హరీష్,గంగారం లింగన్న,వార్డు సభ్యులు రాజు,రమేష్,శేఖర్?తో పాటు ప్రజాప్రతినిధులు ఎస్?వీఎస్ గంగారెడ్డి, నర్రా మోహన్,ముఖేష్,నర్రా ముత్తెన్న పాల్గొన్నారు.అలాగే పల్లెకి సేవలో బోయి సంఘం సభ్యులు,2,065 మంది మాలాదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో ఊరేగింపును నిర్వహించారు. గ్రామమంతా భక్తి వాతావరణంతో మారుమోగడంతో,వసంత పంచమి వేడుకలు కన్నుల పండువగా కొనసాగాయి.

# బీబీపేట లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 20**

బీబీపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా వాసవి మాతకు సంప్రదాయబద్ధంగా అభిషేకాలు నిర్వహించి, ఆకర్షణీయమైన అలంకరణలతో మాతను శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం వాసవి మాత పారాయణం భక్తిపూర్వకంగా జరగగా, భక్తులంతా మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. సంఘ భవనం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురికి శ్రీనివాస్ మాట్లాడుతూ, వాసవి మాత చేసిన త్యాగం, ధర్మ పరిరక్షణకు ఆమె



అందించిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం భక్తి, శాంతి, ఆధ్యాత్మిక భావాలతో సక్రమంగా, శాంతియుతంగా ముగిసింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయి,ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు మురికి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు రెడ్డి శెట్టి శ్రీనివాస్,ఆర్య వైశ్య సంఘ సభ్యులు మరియు వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నంగునూరు చంద్రశేఖర్

# దరఖాస్తుల గడువు పెంపు

మెండోరా: జనవరి/20 (ప్రజా జ్యోతి)

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్,గురుకులాలలో 5వ తరగతి నుండి 9వతరగతి వరకు ప్రవేశాలకై దరఖాస్తులు ఈ నెల 25/01/2026 వరకు గడువు పెరిగిందని పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పి .గోదావరి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 - 2026 సంవత్సరంలో 4 వ తరగతి చదువుతున్న విద్యార్థిని- విద్యార్థులు 5 వ తరగతి ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులని తెలపారు. 5 వ తరగతి కి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశాలు తీసుకోబడును . 6 నుండి 9 వ తరగతి వరకు మిగులు ఖాళీలకు కూడా దరఖాస్తులు స్వీకరించబడును. ఇట్టి దరఖస్తులకు చివరితేది 25/01/2026 వరకు అని, పరీక్ష తేది 22/02/2026 అని సూచించడం జరిగింది. దరఖాస్తు తో పాటు కులము సర్టిఫికేటు నెంబరు ,ఆదాయం సర్టిఫికెటు నెంబరు, ఆధార్ నంబర్ , ఫొటో మరియు 100 రుపాయలతో ఆన్లైన్ సేవ సెంటర్ కు వెళ్లి దరఖాస్తు చేసుకోగలరని సూచించడం జరిగింది. కులము సర్టిఫికేటు, ఆదాయం సర్టిఫికేట్, ఆధార్ నెంబర్లు లేని యెడల మీ సేవలో అప్లై చేసిన నెంబర్లతో దరఖాస్తుచేసుకోగలరని సూచించడం జరిగింది.

# నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై రైతులకు అవగాహన సమావేశం

**మాచారెడ్డి జనవరి 20. (ప్రజా జ్యోతి)**

గ్రామీణ రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం, మట్టి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ ఎం.ఎన్.ఎఫ్) పథకం పై రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం రైతుల అవగాహన సమావేశం లక్ష్మీ రావులపల్లె గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వనరుల ఆధారిత వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా సహజ వ్యవసాయ విధానాలు, జీవామృతం మరియు ఘనజీవామృతం తయారీ విధానాలు, దేశీ ఆవుల ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవుల పాత్ర, పంట వ్యయాలు తగ్గించి లాభాలు పెంచుకునే మార్గాలు వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ డి.రమేష్, ఎం ఏ ఓ పవన్ కుమార్, ఎంపీడీవో గోపి, ఎంపీ ఓ,ఏఈఓ ప్రభాకర్, రవి,గ్రామ సర్పంచ్ హారిక, , కృషి సఖీలు, బీఆర్?సీ సభ్యులు మరియు గ్రామ రైతులు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సహజ వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ వ్యయంతో స్థిరమైన ఆదాయం సాధించవచ్చని, అలాగే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన మట్టిని అందించవచ్చని తెలిపారు.




# పిట్లం ఆర్యవైశ్య భవనంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**పిట్లం జనవరి 20 (ప్రజా జ్యోతి)**

పిట్లం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా వాసవి మాతకు సంప్రదాయబద్ధంగా అభిషేకాలు నిర్వహించి, ఆకర్షణీయమైన అలంకరణలతో మాతను శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం వాసవి మాత పారాయణం భక్తిపూర్వకంగా జరగగా, భక్తులంతా మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. సంఘ భవనం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగా ప్రవీణ్ మాట్లాడుతూ, వాసవి మాత చేసిన త్యాగం, ధర్మ పరిరక్షణకు ఆమె అందించిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో ధర్మం, న్యాయం, సత్యం కోసం నిలబడే శక్తిని వాసవి మాత జీవితం మనకు బోధిస్తుందని వారు పేర్కొన్నారు. మొత్తంగా ఈ ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం భక్తి, శాంతి, ఆధ్యాత్మిక భావాలతో సక్రమంగా, శాంతియుతంగా ముగిసింది.



# బీజేపీ దేశాన్ని అమ్మేస్తోంది



## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి విమర్శ

**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 (ప్రజా జ్యోతి)**

బీజేపీ నాయకులు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. నిజామాబాద్ నగర మేయర్ పదవి హిందూ మహిళకే దక్కుతుందని ఆయన వ్యాఖ్యానించారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాధవనగర్, పాంగ్ర, బోర్గం (పి) డివిజన్లలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. పాంగ్ర 4వ డివిజన్?లో అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు రూ.1 కోటి, బోర్గం (పి) డివిజన్?లో మరో రూ.1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.పాంగ్ర, బోర్గం (పి)లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 4, 5 డివిజన్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మాధవనగర్, పాంగ్ర, బోర్గం (పి) ప్రాంతాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మహిళల అభ్యుదయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్ కార్డులు--సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. 4, 5 డివిజన్ల సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, 5వ డివిజన్?లోని గూడెం ప్రాంత ప్రజల సౌకర్యార్థం త్వరలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. త్వరలో జరగనున్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారని, బీజేపీ ప్రభుత్వం ఎయిర్?పోర్టులు, రైల్వే స్టేషన్లు, రహదారులు, టోల్ గేట్లను కార్పొరేట్లకు అప్పగిస్తోందని విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే నగరాభివృద్ధికి మరింత నిధులు తీసుకొస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమరెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షుడు తరుణ్, 5వ డివిజన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఎన్?డీసీసీ బ్యాంక్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, హనుమండ్లు, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ వరద నీటి డ్రెయినేజ్‌కు రూ.6.17 కోట్లతో శంకుస్థాపన

**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**నిజామాబాద్ రూరల్ జనవరి, 20 ( ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ బైపాస్ రోడ్డుపై వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా డ్రెయినేజ్ నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. రూ.6 కోట్లు 17 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ పనులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు.

బైపాస్ లహరి హోటల్ ముందు నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర వరద నీటి డ్రెయినేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలంలో బైపాస్ రోడ్డుపై తరచూ నీరు నిల్వ ఉండటంతో పాటు రోడ్డు దెబ్బతినడం, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

డ్రెయినేజ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, యూత్ నాయకుడు ఉమ్మాజీ నరేష్?తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోరిన భక్తులకు కొంగుబంగారమై నిలుస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం

**మెండోరా: జనవరి/20 (ప్రజా జ్యోతి)**

మెండోరా గ్రామ ఆరాధ్య దైవక్షేత్రం

మెండోరా గ్రామంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం భక్తుల ఆరాధ్య దైవక్షేత్రంగా పేరుగాంచింది. కోరిన కోరికలు నెరవేరుతున్నాయనే అపార విశ్వాసంతో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

కోరిన భక్తులకు కొంగుబంగారమై నిలుస్తున్న ఆలయంలో నిత్యం అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రశాంతమైన ఆలయ వాతావరణం భక్తులకు ఆధ్యాత్మిక మనశ్శాంతిని ప్రసాదిస్తోంది.

ఉత్సవాల రోజుల్లో ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది.

**నిత్య పూజలు -- విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

ఈ ఆలయంలో నిత్యం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెలుగొందుతోంది.

**ఫలిస్తున్న భక్తుల మనోభిలాషలు**

భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రార్థించిన వారి కోరికలు నెరవేరుతున్నాయని భక్తులు చెబుతున్నారు. అనారోగ్యాలు తొలగిపోవడం, కుటుంబ సమస్యలు పరిష్కారమవడం, ఉద్యోగ-వ్యాపారాలలో పురోగతి సాధించడం వంటి అనుభవాలను పలువురు భక్తులు వెల్లడిస్తున్నారు.ఈ ఆలయం సంతానం, సౌభాగ్యం, గృహవసతి, ఆరోగ్యం వంటి కోరికలను తీర్చడంలో ప్రసిద్ధి చెందింది, అందుకే దీనికి కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం అని పేరు వచ్చింది.

**విద్యుత్ కాంతులతో శోభాయమానంగా వెలిగిపోతున్న ఆలయం**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా వెలిగిపోతూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. రాత్రివేళ ఆలయాన్ని అలంకరించిన రంగురంగుల దీపాల కాంతులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్జ్వలంగా మార్చాయి. ఆలయ గోపురాలు,



ప్రాంగణం, ప్రవేశ ద్వారాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ కనువిందు చేస్తున్నాయి.ప్రత్యేకంగా స్వామి వారి విద్యుత్ లైటింగ్ రూపాలు, దివ్య దర్శనాన్ని తలపించేలా ఆకర్షణీయంగా నిలిచాయి. ఆలయం చుట్టూ వెలిగే దీపాల ప్రతిబింబం సమీప జలాశయంలో కనిపిస్తూ భక్తులకు అదనపు ఆనందాన్ని కలిగిస్తోంది.

**21 నుండి 24 వరకు ఘనంగా వార్షికోత్సవాలు**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భాగంగా 21 వ తేదీ బుధవారం స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాల ప్రారంభం,

22 వ తేదీ గురువారం ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, రాత్రి స్వామి వారి ఎదుర్కోలు,23 వ తేదీ శుక్రవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం,



24 వ తేదీ శనివారం ఉదయం సుదర్శన నరసింహా వాహనం, చక్రతీర్థం, అన్న ప్రసాద సేవ (అన్న దానం), శ్రీ పుష్పయాగం, నాగవెల్లి, ఏకాంత సేవ నిర్వహించబడును. పూజలు, కల్యాణోత్సవం, అలంకార సేవలు భక్తులకు కనువిందు చేయనున్నాయి.

**ఉత్సవాల్లో భక్తులతో కిటకిటలాడే ఆలయం**

ఉత్సవాల రోజుల్లో ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది. స్వామివారి ప్రత్యేక అలంకరణలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగే పూజలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపనున్నాయి.

విశ్వాసానికి ప్రతీకగా శ్రీ స్వామి ఆలయం

తరతరాలుగా భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కోరిన భక్తులకు కొంగుబంగారమై నిలుస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం మెండోరా గ్రామానికి ఆధ్యాత్మిక వైభవాన్ని చేకూరుస్తోంది.

ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



# గ్రామాల్లో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**యూత్ నాయకులే రేపటి ప్రజాప్రతినిధులు: ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 ( ప్రజా జ్యోతి)**
గ్రామస్థాయి నుంచి యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని, నేటి యూత్ నాయకులే రేపటి ప్రజాప్రతినిధులని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం కంటేశ్వర్ బైపాస్?లోని ఆయన క్యాంపు కార్యాలయంలో రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ దేశాన్ని అమ్మేస్తోందని విమర్శించారు.
యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు సర్పంచులుగా గెలవడం సంతోషకరమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లోనూ యువత సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని



అన్నారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ ఇంచార్జ్, కో కన్వీనర్ రోషిని జైశ్వాల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్, రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, వినోద్, సతీష్ రెడ్డి, వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ లోకి ముస్లిం నాయకుడు

**స్వాగతించిన ఎమ్మెల్యే**



**ఆర్మూర్,జనవరి 20(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్ ఒకటో వార్డ్ కు చెందిన మైనార్టీ నాయకుడు ఆదిల్ తన అనుచరులతో కలిసి మంగళ వారం నాడు ఆర్మూర్లో ఎమ్మెల్యే నివాసంలో రాకేశ్ రెడ్డి,ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.భారత దేశం లో బీజేపీ చేస్తున్న అభివృద్ధి ఆర్మూర్ లో ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అవినీతి రహిత పాలన ను చూసి బీజేపీ లో చేరినట్లు అదిల్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు: ఐదుగురికి జైలు, 11 మందికి జరిమానా

**నిజామాబాద్ రూరల్: జనవరి, 20 ( ప్రజా జ్యోతి)**
మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో కఠిన చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీ మస్తాన్ అలీ ఆదేశాల మేరకు మంగళవారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.తదనంతరం మొత్తం 16 మందిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ఎదుట హాజరుపరిచారు. ఇందులో 11 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,10,000 జరిమానా విధించారు.అలాగే నేరం తీవ్రతను పరిగణలోకి తీసుకుని క్రింది ఐదుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.
జైలు శిక్ష విధించిన వారు:
పట్ల శ్రీకాంత్, తండ్రి పాపయ్య బొప్పాపూర్ గ్రామం, వర్ని మండలం.
బుక్య రామ్ కిరణ్, తండ్రి దశరథ్ గడ్కోల్ గ్రామం, సిరికొండ మండలం.
చిన్నోల కృష్ణ, తండ్రి లింగయ్య ఎడపల్లి.




గంగన్నగారి గోవర్ధన్ గౌడ్, తండ్రి నర్సాగౌడ్ రోటరీ నగర్.
మెగావత్ సుదర్, తండ్రి తార్య మంచిప్ప గ్రామం, మోపాల్ మండలం.
మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ప్రమాదమని, డ్రంక్ అండ్ డ్రైవ్?పై కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

## జిపి వ్యాపార గదుల కొరకు టెండర్



**ధర్పల్లి: జనవరి /20 (ప్రజా జ్యోతి)**
నిజాంబాద్ జిల్లా ధర్పల్లి గ్రామపంచాయతీకి చెందినటువంటి కమర్షియల్ కాంప్లెక్స్ ఆరు గదులు 2026 మరియు 2027 సంవత్సరాలకు గాను ఈనెల 24 వ తేదీన మండల పంచాయతీ అధికారి ధర్పల్లి ఆధ్వర్యంలో బహిరంగ వేలం ద్వారా కేటాయించబడును ఇట్టి వేలంలో పాల్గొను వారు డిపాజిట్ రుసుము గ్రామపంచాయతీలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు ఇతర వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయం ధర్పల్లి నందు సంప్రదించాలని మండల పంచాయతీ అధికారి రాజేష్ తెలిపారు

# మహిళల ఐక్యతకు క్రీడలు అవసరం



**పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. రమ**

**నిజామాబాదు రూరల్: జనవరి, 20 ( ప్రజా జ్యోతి)**
మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి, స్నేహబంధాల బలోపేతానికి క్రీడలు ఎంతో కీలకమని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ పి. రమ అన్నారు. మంగళవారం సిరికొండ మండలం తుంపల్లి గ్రామంలో పీవోడబ్ల్యూ మహిళా సమావేశం అనంతరం నిర్వహించిన మహిళల క్రీడోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ క్రీడలు క్రమంగా కనుమరుగవుతున్నాయని, నేటి తరం వాటిపై ఆసక్తి కోల్పోతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల గ్రామాల్లో క్రీడా వాతావరణం తగ్గుతోందన్నారు. మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం, మానసిక



ధృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని విమర్శించారు.
ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సంవత్సరాలుగా మహిళల కోసం క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి చైతన్యాన్ని పెంపొందిస్తోందని తెలిపారు. మహిళలు ఐక్యంగా నిలబడి స్త్రీ--పురుష సమానత్వం, హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాస్?లైన్ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడారు. పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి. సత్తెవ్వ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆర్. పుష్పలత, మండల ప్రధాన కార్యదర్శి జమున, డివిజన్ నాయకులు పద్మ, ఈ. స్వరూప, ఎం. లత, ఎం. లక్ష్మి, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు ఎం. సాయిరెడ్డి, జె. బాల్?రెడ్డి, జె. ఎర్రన్న, ఏఐయూకేఎస్ నాయకులు వి. భూమాగౌడు, ఎం. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ లెవల్ వాలీబాల్‌లో నాగపూర్ గ్రామం జట్టు మూడో స్థానం విజయం

**కమ్మర్ పల్లి,జనవరి 20, ప్రజా జ్యోతి.**
భీంగల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన డిస్ట్రిక్ లెవల్ వాలీబాల్ పోటీల్లో కమ్మర్?పల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన జట్టు మూడో స్థానంలో నిలిచి ప్రతిభ చాటింది.ఈ విజయంతో గ్రామానికి గౌరవం తెచ్చిన క్రీడాకారులను బుధవారం నాగపూర్ గ్రామంలో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,సర్పంచ్ కంపదండి అశోక్,ఉప సర్పంచ్ ఉల్లెంగల శశిధర్ చేతుల మీదుగా క్రీడాకారులకు శాలువాలతో సన్మానం చేశారు.ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన జట్టులో దిశ బోయిన సుమాంజన,బాసికొండ మారుతి,పాలెపు నంద కిషోర్,అంబాల గౌతం,గడ్డం అభిషేక్,బషీర సత్విక్, విగ్నేష్,కాపతండి బిష్వతేజ, శ్రీమన్,బట్టు గణేష్ ఉన్నారు.గ్రామ యువత క్రీడల్లో రాణించడం అభినందనీయమని, ఇలాంటి విజయాలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.



# గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలిపై చర్యలు శూన్యం

## తిట్టింది నిజమే.... కొట్టింది నిజమే....

## చర్యలపై ఆలస్యమెందుకు..?







**బోధన్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులో ఉన్న బోధన్ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో పక్షం రోజుల కిందట ఓ ఉపాధ్యాయురాలు వేధిస్తోందని విద్యార్థినులు ఆందోళన బాట పట్టిన విషయం అందరికి తెలిసిందే. అట్టి విషయంలో పై అధికారులు నిజానిజాలు తెలుసుకొని ఉపాధ్యాయురాలిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆమెకే వత్తాసు పలుకుతూ విచారణల పేరిట విద్యార్థినులను పదే పదే వేధించడం ఏంటని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థినులు ఉపాధ్యాయురాలి తీరుకు నిరసనగా రోడ్డెక్కిన మరుసటి రోజే అట్టి విషయంలో అకడమిక్ గైడెన్స్ జోనల్ 1 అధికారి తారాసింగ్ విచారణ చేపట్టి నిజానిజాలను ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఉన్నతాధికారులు అట్టి నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టకుండా మంగళవారం మరోమారు జోనల్ 2 కు సంబంధించిన అకాడమిక్ గైడెన్స్ అధికారి వేణుగోపాల్ రెడ్డి ని విచారణకు పంపి పబ్బం గడపడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఉన్నతాధికారులకు ఉపాధ్యాయురాలిపై అంత మక్కువ ఎందుకు..? అసలు ఆమెను కాపాడే ప్రయత్నం చేస్తున్నది ఎవరు...? అనే సందేహాలు అందరి మదిలో మెదులుతున్నాయి. మరో పక్షం రోజుల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానుండగా అధికారుల విచారణలతో విద్యార్థులు ఆందోళనకు గురవుతూ చదువుపై ఆసక్తి చూపలేకపోతున్నారని వారి భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయుడు ఇదంతా తట్టుకోలేక అనారోగ్యానికి గురై రెండు నెలలు సెలవు పెట్టినట్లు సమాచారం. దీంతో అసలు గురుకులంలో ఏం జరుగుతోంది...? ఏం జరగబోతుంది అన్న సందేహాలు మరింత ఎక్కువవుతున్నాయి.

# నవీపేట మండలంలో నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం.

**బోధన్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

నవీపేట మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లను మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించగా, మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), మండల తహసిల్దార్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసిల్దార్ లు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్?ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా పారదర్శకంగా, సమర్థవంతంగా పాలన అందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచ్?లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లు మాట్లాడుతూ తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి.

## నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం చేపట్టిన ఎంపీడీవో.


**రెంజల్ జనవరి 20(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో వారణాసి కమలాకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. నూతన ఎన్నికైన సర్పంచులను శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వారణాసి కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ పని చేయాలని గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పదవి అత్యంత కీలకమైనది గుర్తు చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం అనుసరిస్తూ సర్పంచుల విధుల బాధ్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన సర్పంచులు నిత్యం గ్రామలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలను పరిష్కారం అయ్యే విధముగా కృషిచేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వారణాసి కమలాకర్, ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఎంపీ ఓ రఫిక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ అన్వర్, మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో రమణ, ఏపీఎం మోహన్, సతీష్, వినాయక్ రావు, ప్రణవ్ జోషి తదితరులు ఉన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 7 రోజుల జైలు శిక్ష

**ఇందల్వాయి, జనవరి 20 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**



ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై న్యాయస్థానం కఠిన నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితం నిర్వహించిన తనిఖీల్లో దొరికిన వ్యక్తులకు నిజామాబాద్ కోర్టులో శిక్ష ఖరారు చేసింది. ఈ సందర్భంగా కోటగిరి మండలం, హరిజనవాడ గ్రామానికి చెందిన పల్లా నరేష్ (21) అనే వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ (రాజూశ్రీ. జుఇఎఅంవ జశీబతీ) అహమ్మద్ మోహినుద్దీన్ తీర్పునిచ్చారు. ఇదే కేసులో పట్టుబడిన మరో వ్యక్తికి 10,000 రూపాయల జరిమానా విధించారు.

మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని ఇది మీ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగి వాహనాలు నడపవద్దనిఎస్సై జి. సందీప్ తెలిపారు.

# ఎమ్మెల్యే ను కలిసిన కేశ్ పల్లి గ్రామ పెద్దలు



**ఆర్మూర్,జనవరి 20(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్, రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి, ని జక్రాన్ పల్లి మండలం కేశ్ పల్లి గ్రామ పెద్దలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలబొకే తో సన్మానం చేసారు అనంతరం గ్రామం లో నెలకొన్న సమస్య లా పై ఎమ్మెల్యే తో సబిస్టేషన్ గురించి అలాగే పంతులు ఎండోమెంట్ గురించి మాట్లాడడం జరిగింది. అలాగే లక్ష్మరెడ్డి, ని కూడా కలిసి భూమి విషయం మాట్లాడడం జరిగింది ఎమ్మెల్యే ను గ్రామ అభివృద్ధి కి నిధులు ఇవ్వాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కేశ్ పల్లి గ్రామానికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.

# ప్రమోషన్ పై వెళ్ళిన ఉద్యోగికి సన్మానం

**మెండోరా : జనవరి/20 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహించిన శివరాజ్ మంగళవారం అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ తీసుకొని కోటగిరి మండలంకు బదిలీ కావడంతో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఉప తహసిల్దార్ శ్రీనివాస్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సన్మానించారు.



# కారు దిగి కమలం ఎక్కిన పంచారెడ్డి అనిత సురేష్.







నిజామాబాద్ రాజకీయాల్లో ఇది కీలక మార్పుకు నాంది కావచ్చని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

**బోధన్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ రాజకీయ వేదికపై కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ బీఆరచవతీతీచస్ కార్పొరేటర్ పంచారెడ్డి సురేష్ సతీ సమేతంగా బీజేపీలో చేరారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ సమక్షంలో వారు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అనిత సురేష్ లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలు తనను ఎంతగానో ఆకర్షించాయని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతోనే బీజేపీలో చేరినట్లు ఆమె వెల్లడించారు. అవకాశం వస్తే రానున్న రోజుల్లో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణల సహాయ సహకారాలతో దుబ్బ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తానని అనిత సురేష్ లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, రహదారులు, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అనిత సురేష్ బీజేపీలో చేరడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో

# బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం పునఃప్రారంభం

**బోధన్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని మంగళవారం పునఃప్రారంభించారు. డయాలసిస్ రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి కింద బిల్డింగ్?లోకి కేంద్రాన్ని మార్చగా, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు డయాలసిస్ అత్యవసర సేవగా మారిందని, అటువంటి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డయాలసిస్ కేంద్రాన్ని కింద బిల్డింగ్?లోకి మార్చడం వల్ల రోగులు, వారి సహాయకులకు మరింత సౌకర్యంగా మారిందని పేర్కొన్నారు. వృద్ధులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులు మెట్లు ఎక్కాల్సిన అవసరం లేకుండా నేరుగా కేంద్రానికి చేరుకునే అవకాశం కలిగిందన్నారు. డయాలసిస్ యంత్రాలు, అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచి సేవలను మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న డయాలసిస్ సేవలతో బోధన్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు కూడా ప్రయోజనం చేకూరనుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో డయాలసిస్ చికిత్స అందడం



వల్ల పేద, మధ్యతరగతి రోగులకు ఇది ఎంతో ఉపశమనంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. డయాలసిస్ కేంద్రం పునఃప్రారంభంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి

, ఆర్మూర్, జనవరి 20:

ఆర్మూర్ పట్టణం పెర్కిట్ ప్రాథమిక పాఠశాలను

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా సోమవారం ఆర్మూర్ డివిజన్ ప్రాథమిక పాఠశాలల నోడల్ అధికారి విజయ్ కుమార్ సందర్శించారు. పాఠశాల నిర్వహణ పనితీరు, తరగతి గది విద్యా బోధన, పిల్లల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించారు. పాఠశాలలోని అన్ని రకాల రిజిస్టార్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్షన్ టీం సభ్యులు రాజు, ప్రధానోపాధ్యాయురాలు అంజలీ, ఉపాధ్యాయినిలు పద్మ, రాజేశ్వరీ, సంధ్య రాణి పాల్గొన్నారు.



# జంగమ సమాజ గురువులపై వ్యాఖ్యలు ఖండనీయం: శిష్యుల ఆగ్రహం



**బోధన్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

జుక్కల్ నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన బీఆర్?ఎస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే వీరశైవ జంగమ సమాజ గురువులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ బోధన్?లో జంగమ లింగాయత సమాజ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. బిచ్కుందకు చెందిన శ్రీ సద్గురు బండయ్యప్ప స్వామి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 షరస్థల బ్రహ్మ సద్గురు సోమలింగ శివాచార్య స్వామీజీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, స్వామీజీలు కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజమంతటికీ మార్గదర్శకులని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా భక్తులు స్వామీజీల ఆశీస్సులు పొందుతారని, రాజకీయ నాయకులు సైతం ధర్మబోధ కోసం వారి వద్దకు వస్తారని పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భవన్?లో వీరశైవ గురువులను ఆహ్వానించి పూజలు నిర్వహించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అటువంటి సంప్రదాయాన్ని విస్మరించి స్వామీజీలపై వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. గతంలో స్వామీజీల వద్ద సలహాలు తీసుకున్న వ్యక్తే నేడు ఓటమి అనంతరం విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్వామీజీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై బీఆర్?ఎస్ పార్టీ ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఎంబీసీ అధ్యక్షులు పురాణే అజయ్ కుమార్, జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గణాచారి శివకుమార్, బోధన్ పట్టణ జంగమ లింగాయత సమాజం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు నర్సింగ్ అప్ప, లక్ష్మణరావు పటేల్, పొడయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ మహిళల సంక్రాంతి నోము

**– ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం..**

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలో క్షత్రియ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి నోము, ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా క్షత్రియ మహిళా గ్రూప్ సభ్యులకు నోములు ఇచ్చి స్టీల్ ప్లేట్లను బహుకరించారు. నోము విశిష్టత తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు క్షత్రియ ప్రాంతీయ సమాజ్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంగీత ఖాందేశ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పండిత్ వినీత, క్షత్రియ సమాజ్ మేనేజింగ్ కమిటీ రాష్ట్ర సభ్యురాలు గటడి స్వాతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ మహిళలు డిజె సులోచన, అల్జాపూర్ రాజ సులోచన, సంతని కమల, సాత్ పుతే మంజుల, ఘటడి జయశ్రీ, సరస్వతి, శాంతి, రూప, లలిత, జయ, మంజుల, కవిత, గీత, సునీత, ప్రమీల, రజని, రంజిత, లత, మమత, కవిత తదితరులు పాల్గొన్నారు.

